www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 29, అక్టోబర్ 2025 | పేజీలు 4



# పాలకుర్తిలో ఝాన్సీ, యశస్వినీరెడ్డిలపై కుట్ర

## ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక..!

## ఝాన్సీ రెడ్డిపై వ్యతిరేక ప్రచారం..

- ఓటమిని తట్టుకోలేక ప్రతిపక్షాల సన్నిహితుల ఛానెల్‌లో దుష్ప్రచారం
- ఝాన్సీరెడ్డికి డీసీసీ కన్ఫర్మ్ అవుతున్న వేళ బురద జల్లే కార్యక్రమం
- ఝాన్సీరెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తూ ఉంటె ఊరుకునేది లేదు
- తొర్రూర్ మండల కార్యకర్తలు మండల తొర్రూర్ కార్యకర్తలు

హైదరాబాద్/పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 28:

**ఝాన్సీ రెడ్డిపై కుట్ర జరుగుతుందా?**

డీసీసీకి ఆమె పేరు ఖరారు కానున్న సమయంలో దుష్ప్రచారానికి తెర లేపారా? అంటే అవుననే చెప్పాలి.ఝాన్సీ రెడ్డికి వస్తున్న పేరు తట్టుకోలేక ప్రత్యర్థులు పన్నాగాలు ఎంత మేరకు ఫలిస్తాయి..? ప్రజలు హృదయాల్లో నుంచి ఆమె పేరును తీసివేయడం సాధ్యపడుతుందా? కాయలు వున్న చెట్టుకే.. రాళ్ల దెబ్బలు పడతాయని సామెత.. ఇది పాలకుర్తి ఝాన్సీ రెడ్డి విషయంలో నిజమైంది..అతి తక్కువ కాలంలోనే మహామహా నేతలను దాటి ప్రజల్లో దూసుకుపోతున్న మహిళ నేతపై అసత్య ప్రచారం మొదలుపెట్టారు ప్రత్యర్థులు.ప్రజల్లో ఆమెకున్న పేరు చూసి ఓర్వలేక తట్టుకోలేక పోతున్నారు. పార్టీలో తిరుగులేని నేతగా మారడంతో కొంత మందికి కంటగింపుగా ఉంది..దీంతో తమకి అనుకూలమైన ఛానెల్.లలో అవాస్తవాలు వండి వారుస్తున్నారు.. ప్రజల్లో బలం లేని నేతగా, కార్యకర్తలకు అందుబాటులో ఉండరని దుష్ప్రచానికి తెగబడ్డారు ప్రత్యర్థులు.. ప్రజల్లో బలంలేకపోతే రాజకీయ ఉద్దండదును ఎలా మట్టి కరిపిస్తారు...కార్యకర్తల బలం లేనిదే ఎలా గెలుస్తారు..ఆ మాత్రం సోయి లేకుండా ఆరోపణలు చేయడం బట్టకాల్చి మీద వేయడమే అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజకీయ జీవితంలో తొలిసారిగా ఓటమి చెందడంతో ఖంగుతిన్న ఆ నేత తన సన్నిహితుల మీడియాలో ఝాన్సీరెడ్డిపై దుష్ప్రచారానికి తెరలేపారు.దీనికి పార్టీలోని కొందరు ఆజ్యం పోస్తున్నట్లు ఝాన్సీ రెడ్డి వర్గం జోరుగా చర్చ జరుగుతుంది, నిత్యం కార్యకర్తలకు *మిగతా 2లో..*

# సరోజిని నగర్‌లో బట్టలు ఐరన్ చేస్తూ




# యశస్వినీరెడ్డి విస్తృత ప్రచారం



## నవీన్ యాదవ్ గెలుపు కోసం పిలుపునిచ్చిన ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29:

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళలో కాంగ్రెస్ ప్రచారం కొత్త ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గెలవాలని కోరుతూ బోరాబండా డివిజన్‌లోని సరోజిని నగర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో విశేష ఆకర్షణగా నిలిచారు. సాధారణ రాజకీయ పద్ధతులకన్నా భిన్నంగా సరోజిని నగర్‌లో బట్టలు ఐరన్ చేస్తూ, ప్రజలతో కలిసిపోతూ, వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అక్కడి ప్రజల మనసులు గెలుచుకున్నారు. ఈ యొక్క ప్రచారంలోప్రచారం లో ఎమ్మెల్యేతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి అమ్మ చేయి గుర్తుకు మీ వోటు వేసి, మన నవీన్ యాదవ్ *మిగతా 2లో..*










# సరోజిని నగర్‌లో బట్టలు ఐరన్ చేస్తూ

# యశస్వినిరెడ్డి విస్తృత ప్రచారం

*(మొదటి పేజీ తరువాయి)*

అన్నను బారీ మెజారిటీతో గెలిపించండి, కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది అని పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ మన జూబ్లీహిల్స్ ప్రజలందరికీ నేను ఒక్క మాట చెబుతున్నా ం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షం. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రాష్ట్రం దూసుకుపోతుంది. నవీన్ యాదవ్ అన్న కూడా ప్రజల్లోంచి వచ్చిన మన మనిషి. ఆయన గెలుపు అంటే జూబ్లీహిల్స్‌కి గెలుపు. ప్రతి ఇంటికి వెళ్లి, ప్రతి ఓటును కాంగ్రెస్‌కి వేయించాలంటూ మనందరం కలిసికట్టుగా కష్టపడదాం. అని పిలుపునిచ్చారు.

ప్రచారంలో సరోజిని నగర్ ప్రాంత మహిళలు, ముస్లిం సోదరులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజలు కూడా ఈసారి నవీన్ యాదవ్ గారినే గెలిపిస్తాం, కాంగ్రెస్ జెండా ఎగిరిస్తాం, అంటూ నినాదాలు చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గారు ఇలా ప్రజల్లోకి వచ్చి ప్రచారం చేయడం మాకు కొత్త ఉత్సాహం ఇచ్చింది. ఈ సారి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం. అని విశ్వాసం వ్యక్తం చేశారు. సరోజిని నగర్ వీధుల్లో అమ్మ చేయి గుర్తు %–% మన గుండె గుర్తు, నవీన్ యాదవ్ గెలుపే మన గెలుపు అంటూ నినాదాలు మార్మోగాయి.








## పాలకుర్తిలో ఝాన్సీ యశస్విని రెడ్డిలపై కుట్ర?

*(మొదటి పేజీ తరువాయి)*

అందుబాటులో ఉండే తమ మేడం పై అవాస్తవాలు ప్రచారం చేస్తే సహించేది లేదని అంటున్నారు.ఒక మహిళ రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వలేకపోతున్నారని అంటు న్నారు.ఒక్క జనగాం జిల్లాలోనే కాదు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కార్యకర్తలను సంపాదించుకున్నారు ఝాన్సీ రెడ్డి.. దీంతో ప్రత్యర్థులకు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నా యి. రాజకీయాల్లో ఆరోపణలు, విమర్శలు సహజమే.. కానీ ఆరోపణల్లో వాస్తవం కొంచెమైనా ఉండాలి.. అప్పుడే జనాలు నమ్ముతారు. ఝాన్సీ రెడ్డి రాజకీయ అరంగ్రేటం చేసి రెండేళ్లు అయినా.. కాంగ్రెస్ పార్టీ అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వర్తిస్తుంది. తాజాగా పీసీసీ ఉపాధ్యక్షురాలుగా జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోసం ప్రచారం చేయడమే దీనికి నిదర్శనంగా చెప్పొచ్చు. ఇలాంటి అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. అని ఇప్పటికైనా ప్రత్యర్థులు ఇలాంటివి మానుకోవాలని హెచ్చరిస్తున్నామని పాలకుర్తి నియోజకవర్గ మాటేడు గ్రామ కాంగ్రెస్ జిల్లా నాయకులు కల్వకొలను సురేందర్ రాజు, మండల నాయకులు మహంకాళి. దేవేందర్, పల్లా నర్సింహారెడ్డి, గ్రామ యువ నాయకులు మహంకాళి. ఎల్లయ్య మరియు మహంకాళి. వెంకటయ్య మహంకాళి. నర్సయ్య, మహంకాళి. వెంకన్న తదితరులు అన్నారు.



# మర్రికుంట చెరువు అలుగుపై కలెక్టర్ కు బిజెపి ఫిర్యాదు



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి నుంచి పెబ్బేరుకు వెళ్లే ప్రధాన రహదారి సమీపంలో ఉన్న మర్రికుంట చెరువు అలుగు పారితే రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతోపాటు కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఫిర్యాదు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ ఆధ్వర్య ంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్, మాజీ జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి మంగళవారం కలెక్టర్ ను కలిసి వివరించారు. మర్రికుంట చెరువుకు పశ్చిమ వైపు వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా రోడ్డుకు ఆనకట్ట గతంలో నిర్మించారని తెలిపారు. అయితే ఇటీవల పాత ఆనకట్టకు సుమారు 400 అడుగుల దూరంలో ఎగువ వైపు కొత్త కల్వర్టు నిర్మాణం చేపట్టగా సాంకేతిక పరమైన లోపాలపై బిజెపి పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలిపారు. అప్పటి కలెక్టర్ ఆ పనిని నిలిపివేయగా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఓ కాంగ్రెస్ నాయకుడి స్వార్థ ప్రయోజనాల కోసం ఆ కల్వర్టు అవసరాలకు రాని పునర్నిర్మాణం చేసి వర్షం వచ్చినప్పుడు రాకపోకలు నిలిచిపోవడంతో పాటు కాలనీవాసుల ఇళ్లలోకి మురుగునీరు చేరుతోందని తెలిపారు. ఇకనైనా వెంటనే స్పందించి రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్, మునిసిపల్ శాఖలతో కలిసి సమగ్ర సర్వే నిర్వహించి నీరు సాఫీగా పారేలా కొత్త కల్వర్టు, కాల్వల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్య దర్శులు అరవింద్, నవీన్ కోశాధికారి శ్రీకాంత్ కార్య దర్శి కడమంచి శివ పట్టణ అధ్యక్షుడు ఆగుపోగు చాణక్య పాల్గొన్నారు.



# భారీ వర్షాల(మెంథా తుఫాన్)కారణంగా నల్గొండ జిల్లా ప్రజలు అప్రమత్తంగ ఉండాలి

## దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు

### కాశపోగు జాన

నల్గొండ జిల్లా అక్టోబర్ 28(ఫోకస్ న్యూస్)

భారీ వర్షాలు ఉన్నందువలన తెలంగాణ నాల్గగొండ జిల్లా ప్రజలు(మెంథా తుఫాన్)కారణనముగ అప్రమత్తంగా ఉండాలనీ దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అలాగే పంటల విషయంలో రైతులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉరుములు మెరుపులతో పిడుగులు

పడే సూచనలు ఉన్నందువలన రైతులు తమపనులను వాయిదావేసుకోవాలన్నారు.

అలాగే అధికారులు కూడా ఈ తుఫాన్ ఉన్నందువలన ప్రజలకు ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్ట్ లు తమ ప్రాంతాల్లో వర్షాల వల్ల ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారికి సాయ పడాలని కోరారు.

# వెల్టూర్ లో నేడు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి :ఏపిఎం సక్రు నాయక్

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



మండల పరిధిలోని వెల్టూర్ లో నేడు వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిఆర్డిఓ ఉమాదేవి ఇల్లు లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఏపిఎం సక్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభించే వరి కొనుగోలు కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.



# మిత్రుడి జ్ఞాపకానికి మానవతా సాయం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 28

స్నేహానికి అర్థం చెబుతూ.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మిత్రులు వ్యవహరించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తమ బాల్యమిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి ఆపన్నహస్తం చాచి మానవతను చాటుకున్నారు.

మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన జిన్న రామానుజం (38) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. ఈ వార్తతో 2003%-%04 విద్యాసంవత్సరంలో ఆయనతో కలసి జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న క్లాస్మేట్స్ చలించిపోయారు.

మిత్రుడి జ్ఞాపకార్థం అందరూ కలసి రూ.20 వేల మొత్తాన్ని తలాకొంతగా సేకరించి, మంగళవారం రామానుజం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. తమ స్నేహబంధం ఒక కుటుంబానికి ఊరటనిచ్చేలా మారిందని మిత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, ఎం.డి. షన్ను, శ్రావణ్, నాగరాజు, కృష్ణ, పూలమ్మ, రాము, సమ్మయ్య, జంపయ్య, మల్లయ్య, అశోక్, శైలజ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



## ఇండ్ల పంపిణీ జరగకుంటే దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తాం. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, యాకుబ్.

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 28.

పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్లను పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం డి యాకుబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నుండి దుబ్బ తండ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నా అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం డబల్ బెడ్ రూమ్ లు పంచాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న అశోక్ ,యాకుబ్ లు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినటువంటి 208 ఇళ్లను గత ప్రభుత్వం పంచకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం ఏర్పడి కూడా రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కూడా ఈ ప్రభుత్వం కూడా పంచడానికి సిద్ధంగా లేకపోవడం అత్యంత దుర్మార్గమని వారు అన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు దాటి, అవి శిథిలావస్థకు చేరుతున్నప్పటికీ కూడా ఇండ్లను పంపిణీ చేయడం లేదని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి పలు దఫాలుగా మండలాధికారులను, జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్యే ను కలిసిన లాభం లేకపోవడం వల్ల పేదలందరినీ కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. దానిలో భాగంగానే ఈరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఇండ్లు పంచాలని డిమాండ్ తో ఉన్న వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి ఇండ్లు పంపిణీ చేయకుంటే లబ్ధిదారులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు గనుక దర్గయ్య మార్క సాంబయ్య కొమనబోయిన యాకయ్య , జమ్ముల శ్రీను, అమీర్, శోభ, వరలక్ష్మి, అమీనా, సెమినా, భవాని ,రాధా, గద్దల మంజుల, రేణుక, శ్రీలత, బాధ నాగమణి, వసంత, స్వరూప, ఎడ్ల ధర్మయ్య కృష్ణ అఖిల్, రెడ్డబోయిన నరేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 28

రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో కల్పించాలని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు సూచించారు.

మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన కల్పించారు. సమావేశంలో తహసీల్దార్, వ్యవసాయ అధికారి స్వామినాయక్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతులు తమ పంటను పూర్తిగా ఆరబెట్టుకుని, తేమ శాతం 17 శాతానికి మించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత, వర్షాలు తగ్గిన అనంతరం మాత్రమే కోతలు ప్రారంభించాలని సూచించారు.

ఈ ఖరీఫ్ సీజన్‌లో మండలంలో మొత్తం 13,300 ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 27,960 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి ఉంటుందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర లష్కర్, ఏఎస్ఐ హిదాయత్ అలీ, ఏఈఓలు రాజు యాదవ్, యశస్విని, విశ్వశాంతి, జీపీఓలు, ఐకేపీ సీసీలు, సెంటర్ ఇన్‌చార్జీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనం


ఫోకస్ న్యూస్ : బాగుంది రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. 28



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీ అంజిరెడ్డి కుటుంబం సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఆలయ సంప్రదాయరీతిలో ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు ఆయనకు స్వామివారి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలను అందించడం జరిగింది.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





## ఆరుకాలం కష్టపడి దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి:మచ్చ శ్రావణ్ రాయపర్తి అక్టోబర్ 28

రాయపర్తి మండలంలోని రాగన్నగూడెం,ఊకల్, మహబూబు నగరం కొడాపురం,పేరుకేడు గట్టికల్లు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి టెంకాయలు కొట్టి ప్రారంభించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా సరికొండ కృష్ణారెడ్డి మాట్లాడుతూ. అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే సీఎం రేవంత్ రేడ్డి లక్ష్యం అని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు చూడాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడే టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు రైతులు ప్రభుత్వం ఎర్పాటు చేసిన కేంద్రాలలోనే దాన్యం అమ్ముకోవాలని దళారుల వద్దకు వెళ్లి రైతులు నష్టపోవద్దన్నారు,గ్రేడ్ ఎ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.(2389)లు, గ్రేడ్ 2 రకానికి రూ.(2369)మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో..,డీపీఎం దాసు, ఏపీఎం రవీందర్,మరియు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల ముఖ్య నాయకులు:పెండ్లి మహేందర్ రేడ్డి,మాచర్ల ప్రభాకర్,గోవర్ధన్ రేడ్డి, సుదర్శన్ రేడ్డి,చెవ్వ కాశినాథం, ఇల్లందుల బాగావాన్,నాగేశ్వరావు, ఎలగందుల మురళి, సురేందర్ రెడ్డి, భూక్యా పరమేష్, పెరికేడు గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు,ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి,రాగన్న గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్లి మొగిలి,మరియు,మండల పార్టీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు



# గుండెపోటుతో మండలవాసి మృతి

## అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 28



దేవుని దర్శనం కోసం వెళ్లిన మండల వాసి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ ఊహించని పరిణామంపై సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మృతుడి కుటుంబానికి అండగా నిలిచి, స్వయంగా అంత్యక్రియల్లో పాల్గొనడం పలువురి దృష్టిని ఆకర్షించింది.

మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన పాకనాటి సోమారెడ్డి పాలకుర్తిలోని ప్రసిద్ధ శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి దర్శనార్థం వెళ్లారు. అక్కడ అభిషేకం కార్యక్రమం పూర్తయిన అనంతరం, ఆలయ మహామండపంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన వారు ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే, ఆస్పత్రికి తరలిస్తుండగానే ఆయన గుండెపోటుతో అప్పటికే మృతి చెందారు.

సోమారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం చిన్నవంగరలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. సోమారెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం, సోమారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వారి కష్టకాలంలో పార్టీపరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరణించిన వ్యక్తిపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ, మాజీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ ఏమాత్రం వెనుకాడకుండా సోమారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని స్వయంగా పాడె మోశారు. ఆయన చూపిన ఈ ఆదరణ స్థానికులను కదిలించింది.